శ్రీయుత మిషన్ డైరెక్టర్ వారి కార్యాలయము
పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఆంధ్రప్రదేశ్
గోరంట్ల, గుంటూరు

ఆర్.సి.నెం.492/2014/E1, తేది: 16/10/2017

# సర్క్యులర్

విషయము: సిబ్బంది – పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఆంధ్రప్రదేశ్ – వివిధ జిల్లాలలో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలలో (DPMU) మరియు అర్బన్ లోకల్ బాడీస్ (ULB) లలో కాంట్రాక్టు మరియు పొరుగు సేవల విధానములో పనిచేయుచున్న సిబ్బంది అందరికి విధుల నిర్వహణలో – మార్గదర్శక సూత్రములు – జారీ చేయుట – గురించి

***

గత కొన్ని నెలలుగా గౌరవ ప్రజా ప్రతి నిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, TLF/SLF/SHG ప్రతి నిధులు మరియు వివిధ వర్గాల ద్వారా అందిన పిర్యాదులు, సమాచారం ప్రకారం జిల్లా స్థాయిలో, ULB స్థాయిలో పనిచేస్తున్న కొంతమంది MEPMA సిబ్బంది విధులకు నిర్ణీత సమయంలో హాజరు కావటం లేదని, క్షేత్ర పర్యటనలు సరిగ్గా నిర్వహించుట లేదని, ఇష్టం వచ్చినప్పుడు ఆఫీస్ కు రావటం, వెళ్ళటం జరుగుతుందని తెలియవచ్చినది. MEPMA సిబ్బందిలో పై స్థాయి నుండి క్రింది స్థాయి వరకు అనేక మంది సిబ్బంది సేవా దృక్పధంతో పనివేళలు పట్టించు కోకుండా పేదరిక నిర్మూలన కోసం ఎంతో కృషి చేస్తున్న విషయము అందరికి తెలిసినదే. వారందరికి కూడా ప్రభుత్వం ప్రోత్సాహాన్ని అందించుచున్నది. కానీ కొంతమంది ప్రదర్శిస్తున్న అలసత్వం వలన సంస్థ, సిబ్బంది కొంత ఇబ్బంది కరమైన పరిస్థితులు ఎదుర్కొన వలసి వస్తుంది. ఇటువంటి వారు చాల తక్కువ మంది ఉండవచ్చు. కాని పేద ప్రజల కోసం ప్రభుత్వం తరపున పనిచేస్తున్న MEPMA సిబ్బందిలో ప్రతి ఒక్కరు అంకిత భావంతో, క్రమశిక్షణతో పని చేస్తూ ఇతరులకు ఆదర్శంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ క్రింది మార్గదర్శక సూత్రములను తూ.చ. తప్పకుండ పాటించ వలసినదిగా కోరటమైనది.

1. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలలో (DPMU) పనిచేయుచున్న మరియు అర్బన్ లోకల్ బాడీస్ (ULB) లలో కాంట్రాక్టు మరియు పొరుగు సేవల విధానములో పనిచేయుచున్న సిబ్బంది అందరు తప్పనిసరిగా Bio Metric Attendance వేయవలేయును మరియు ఫోటోతో కూడిన GEO Tagging ను Upload చేయవలెను. ప్రతి పని దినము DPMU కార్యాలయములో ఉదయము 10.30 గంటలకు సాయంత్రం 5.30 గంటలకు తప్పనిసరిగా Bio Metric Attendance వేయవలేయును మరియు ఫోటోతో కూడిన GEO Tagging ను Upload చేయవలెను. ఏ దినమునకు ఆ దినము ఖచ్చితంగా సాయంత్రం 6.00 గంటలకు Bio Metric

Attendance original abstract ను ఫోటోతో పాటు Upload చేసిన GEO Tagging అందరు పథక సంచాలకులు, GVMC పథక సంచాలకులు మరియు VMC PO వారు శ్రీయుత మిషన్ డైరెక్టర్ వారి కార్యాలయములోని పరిపాలన విభాగంనకు e-mail (mepmaadmin@apmepma.gov.in) పంపించవలెను. క్షేత్ర పర్యటనకు వెళ్ళిన సిబ్బంది పని ముగించుకుని Field నుండి వెళ్లేముందు ఉన్న ప్రదేశము నుండే ఫోటోతో కూడిన GEO Tagging ను Upload చేయవలెను మరియు ప్రతి నెల అనగా గత నెల 21వ తేది నుండి జరుగుతున్ననెల 20వ తేది వరకు Consolidated Bio Metric Attendance Original Abstract తో పాటు ఫోటోతో పాటు Upload చేసిన GEO Tagging ను e-mail పరిపాలన విభాగంనకు (mepmaadmin@apmepma.gov.in) మరియు ఫైనాన్సు విభాగంనకు (fm@apmepma.gov.in) క్రమం తప్పకుండా పంపవలయును. దీనికి పూర్తిగా సంబంధిత అధిపతులు బాధ్యులగును. ఈ Attendance ఆధారంగానే సిబ్బంది అందరికి జీతములు AWFP ద్వారా చెల్లించబడును. ఈ విధముగా చేయని యెడల సదరు సిబ్బంది వ్యక్తిగత సంజాయిషీని సంబంధిత పథక సంచాలకులచే ధ్రువీకరింపచేసి ప్రధాన కార్యాలయమునకు పంపవలసి ఉండును.

2. క్షేత్ర స్థాయి (Field) లో పనిచేయుచున్న సిబ్బంది (Community Organizers మరియు Town Mission Co-ordinators) మరియు DPMU Unit లో పనిచేయుచున్న Executive సిబ్బంది (Project Directors, Technical Experts, DMCs మరియు ADMCs) పర్యటనలకు వెళ్ళినప్పుడు ప్రభుత్వ కార్యాలయ సమయమును మాత్రమే పాటిస్తున్నట్టు గమనించటమైనది. ఈ విధముగా చేయటము వలన మన Stake Holders (Targeted Groups) అందుబాటులో ఉండటము సాధ్యపడదు. అదీయును గాక BPL కుటుంబముల వారిలో ఎక్కువ మంది భార్యా భర్తలు వివిధ వృత్తులలో పనిచేయుటకు వెళ్ళుదురు. కావున ఈ విషయమును దృష్టిలో పెట్టుకుని ఉదయము మరియు సాయంత్రం సమయములలో అనగా సంబంధిత పరిస్థితులకు అనుకూలంగా క్షేత్ర స్థాయి పర్యటనలు (Field Visits) చేసి ఉదయము ఒకసారి మరియు సాయంత్రం ఒకసారి మధ్య వ్యత్యాసం కనీసం 8.00 గంటలు తదుపరి మాత్రమే GEO Tagging ను చేయవలెయును.

3. క్షేత్ర స్థాయిలో పర్యటనలకు వెళ్ళు క్షేత్ర (Community Organizers మరియు Town Mission Coordinators) మరియు Executive (Project Directors, Technical Experts, DMCs మరియు ADMCs) సిబ్బంది నెలలో 20 రోజులు తప్పనిసరిగా పర్యటించవలెను. సదరు పర్యటన సోమవారం తప్ప మిగతా రోజులలో చేయవలెను. ప్రతి సోమవారం విధిగా క్షేత్ర (Community Organizers మరియు Town Mission Coordinators) మరియు Executive (Project Directors, Technical Experts, DMCs మరియు ADMCs) సిబ్బంది అందరు విధిగా DPMU Unit లో హాజరై ప్రగతి నివేదికలను సంబంధిత పథక సంచాలకులు వారికీ సమర్పించవలెను. ఈ పర్యటన చేయు సిబ్బంది అందరు మీరు పర్యటించు చోట Visitors Book ను పెట్టి అందులో తేదీతో సహా సంతకం చేయవలను. సదరు సిబ్బంది అందరు టూర్ డైరీని విధిగా ప్రతి నెల 21వ

తేదిన పథక సంచాలకుల వారికీ సమర్పించవలెను. సదరు పథక సంచాలకులు విధిగా వారి టూర్ డైరీని పేరా నెం 1 లో చెప్పబడిన విధముగా Consolidated Bio Metric Attendance Original Abstract Consolidated GEO Tagging తో పాటు పంపవలెను.

4. Technical Experts లో కొంత మంది తాము మెప్మా ప్రధాన కార్యాలయముతో కాంట్రాక్టు చేసుకుని ఉన్నామని అందువలన ప్రధాన కార్యాలయములో పనిచేయుచున్న సిబ్బంది ప్రతి శనివారము సెలవు పొందుతున్నారు కావున తమకు కూడా శనివారము సెలవు వర్తిస్తుందని విధులకు గైరు హాజరు అవ్వటం జరుగుతుందని ప్రధాన కార్యలయము ధ్రుష్టికి వచ్చియున్నది. సదరు Technical Experts ప్రధాన కార్యాలయముతో కాంట్రాక్టు చేసుకున్నప్పటికీ వారు విధులు జిల్లా స్థాయిలో నిర్వర్తించ వలసియున్నది. కావున ఎవరైనా 2వ శనివారం తప్ప మిగిలిన శనివారములలో విధులకు గైరు హాజరు అయినట్లైతే క్రమశిక్షణ చర్యలు తీసుకోనబడునని హెచ్చరించటమైనది.
5. సిబ్బంది అందరు మీరు పనిచేయు ప్రదేశములో నివాసం ఉండవలెను. సదరు విషయమును కూడా పథక సంచాలకుల వారు ధృవీకరణ పత్రమును పంపవలసి ఉంటుంది.

సం/- పి.చిన్న తాతయ్య
మిషన్ డైరెక్టర్

A.V. [signature] 16/10/17
అదనపు మిషన్ డైరెక్టర్
[initials] 16/10

టు

అందరు పథక సంచాలకులు, GVMC పథక సంచాలకులు మరియు VMC PO వారికీ తగు చర్య నిమిత్తం

అందరు జిల్లా కలెక్టర్ లకు తగు చర్య నిమిత్తం

నకలు

శ్రీయుత గౌరవ మంత్రివర్యులు, పురపాలిక మరియు పట్టణాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (OSD), వెలగపూడి వారికీ తగు సమాచార నిమిత్తం

శ్రీయుత ముఖ్య కార్యదర్శి, పురపాలిక మరియు పట్టణాభివృద్ధి శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, వెలగపూడి వారికీ తగు సమాచార నిమిత్తం

శ్రీయుత డైరెక్టర్, మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గోరంట్ల, గుంటూరు వారికీ తగు సమాచార నిమిత్తం

అందరు మునిసిపల్ కమీషనర్ లకు తగు సమచారం నిమిత్తం

అందరు శాఖ అధిపతులు, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ, ఆంధ్రప్రదేశ్, గుంటూరు వారికీ తగు సమాచార నిమిత్తం